60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్ రైతు

ESTD. 1930
Regd No. H. NL.18
సంపుటి 60 సంచిక 44
3-11-1989
నెల్లూరు
శుక్రవారం
14 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * సంపాదకుడు : నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

## టిక్కెట్లుకూడా అమ్ముకున్నారట!

# చెన్నారెడ్డికి దేహశుద్ధి



ఎంతటివాన్నా ఆరగించుకునే పయసా మీది!

అర్థశతాబ్ది రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎదుగని పరాభవం దురైంది, పిసిసి అధ్యక్షుడు డాక్టర్ ఎం చెన్నారెడ్డికి! టిక్కెట్ల పంపకం విషయంలో తమకు జరిగిన అన్యాయానికి ఆగ్రహోదేకులైన యువకులు కొందరు డి కేది చదయం అయన్ను, ఆయన ఇంటిలోనే చుట్టుముట్టి దేహశుద్ధిచేశారు. సెక్యూరిటీ గార్డులను, స్వంతసిబ్బందిని రక్షణకు రానివ్వకుండా పెద్దసంఖ్యలో కార్యకర్తలు గదిలోదేరి, చెన్నారెడ్డిని తమ మర్యాదకు లాగ్కొని, తలాఒక దెబ్బవేశారట. ముసలి ప్రాణం గిలగిలలాడి పోయింవృంటుది. అంతకు కితం రాదాపు రెండు గంటలసేపు చెన్నారెడ్డిని ఈ కార్యకర్తలు దూషించినతీరు, వాడ వాడిన పదజాలం కూడా అయన్ను మానసికంగా క్రుంగదీసివుంటుంది.

కాంగ్రెస్ టిక్కెట్ల పంపకంలో పిసిసి అనుసరించిన అపసవ్య పు విధానాలకు పరాకాష్ట ఈ ఉదంతం. చెన్నారెడ్డిగారు ఏ దుర్ముహూర్తంలో పిసిసినేత అయ్యారో తెలియదు కాని, ఆనాటినుండి కాంగ్రెస్‌కూ దుర్దినాలు ప్రాప్తించాయను కోవాలి. విజయవాడ మోహనరంగా హత్యానంతర పరిణామాలు, హైకోర్టు తీర్పు, పోలీసుల తిరుగుబాటు, ఆర్థికంగా దివాలాస్థితి వంటి వాటివల్ల రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంపట్ల జనం విరక్తులై కాంగ్రెస్‌కు అనుకూలవాతావరణం ఏర్పడుతున్న సమయంలో పిసిసి సారథ్యం స్వీకరించడం, కాంగ్రెస్ వాదుల ఖర్మకాలి ఎన్నికలొచ్చిపడడంతో చెన్నారెడ్డి పని తాతే బావెలబుద్దిలో పడ్డట్లయింది. పిసిసి నేత కాగానే ఆయన తన ముఠాను పెంచుకోవడంకోసం తెలుగుదేశం దేకిలో అష్టకష్టాలనుభవించిన కాంగ్రెస్ వాదులను ఏరిపారేయడం మొదలుపెట్టాడు.

టిక్కెట్ల పంపకంలోనూ చెన్నారెడ్డి విస్తారమైన వైఖరి నవలంబించాడు. పార్టీ గెలుపుకు అయన ప్రాధాన్యతనివ్వలేదు. చెన్నారెడ్డి, పురుషోత్తమరెడ్డి, మాదాసు గంగాధరం ముగ్గురూ కలిసి ఢిల్లీలో కాంగ్రెస్ టిక్కెట్లు కోరేవారినుంచి లక్షలకు లక్షలు ముడుపులు వసూలు చేశారట. ఢిల్లీ హోటల్ గదులలో ఆ నాలుగు రోజులలో రెండుమూడు కోట్ల రూపాయలు చేతులు మారాయని వినికిడి. కోస్తా, తెలంగాణా జిల్లాలో ఈ లావాదేవీల వ్యవహారం జోరుగా జరిగిందట.

కేవలం టిక్కెట్లు అమ్ముకోవడమే కాదు-చెన్నారెడ్డిగారు పంపకంలోకూడా పలు గోల్మాల్చేశారు. ఢిల్లీలో రాజీవ్ గాంధీ ఆమోదించిన పేర్లను హైదరాబాదులో మార్చిపారేశారట. తనకు విరోధులనుకొన్నవారిని, పార్టీ గెలుపుకూడా చూడకుండా తొక్కిపారేశారట.

ఎ.ఎస్. యుబి సుదారెడ్డి టిక్కెట్ విషయంలో చేసిన కథ కోటి ఆశించింది కాదు; కేశవరావు, మాణిక్యరావు వంటి అసమ్మతివాదులకు ఎక్కడా అవకాశం ఇవ్వలేదు. మాజీ కక్కరావు పేరు ఢిల్లీ పెద్దలు వ్రాస్తే దాన్ని కొట్టిపారేసి తన బంధువైన లక్ష్మి రెడ్డి పేరు వ్రాశాడు. సనత్‌నగర్‌లో కేంద్రనాయకులు పి ఎల్

—కొరవ 6వ పేజీలో



# పదవికోసం ప్రాకులాడటం లేదు-
# పార్టీ ప్రతిష్ఠ నిల్పడమే ధ్యేయం!



నెల్లూరు శాసనసభా నియోజకవర్గం కాంగ్రెస్ అభిమానుల అభ్యర్థిగా

## జె. కె. రెడ్డి

### పోటీచేస్తున్నారు.

ఇది తిరుగుబాటు పోటీకాదు; అలిగో, అసంతృప్తితోనో చేస్తున్న పోటీకూడా కాదు; పదవికోసం ప్రాకులాట అసలేకాదు.

నెల్లూరులో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ కాపాడడం కోసం, పరువు నిల్పడం కోసం, కాంగ్రెస్ అభిమానుల ఒత్తిడిపై జె. కె. రెడ్డి చేస్తున్న త్యాగం యిది. జిల్లాలో కాంగ్రెస్ క్లిష్టపరిస్థితులలోవుంది. ఢిల్లీలో, హైదరాబాద్‌లో నాయకుల అడుగులకు మడుగులొత్తినవారికే టిక్కెట్లుయిచ్చారు. ఏండ్ల తరబడి పార్టీకోసం సర్వస్వంత్యాగం చేస్తున్న కార్యకర్తలకు అన్యాయంచేశారు. పార్టీ గెలుపు కంటే తమ చెంచాల మెహర్బానీలకే ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ తప్పుడు పనులవల్ల ప్రత్యర్థిపార్టీలకు పదవులు చేతిలో పెట్టినట్లవుతున్నది. కాంగ్రెస్‌పార్టీని ప్రజలనుంచి దూరం చేసినట్లవుతున్నది.

జె. కె. రెడ్డి నిన్న, నేడు, రేపు కూడా కాంగ్రెస్ కార్యకర్తే. నెల్లూరుటౌన్‌లో కాంగ్రెస్ పార్టీ అనాథకాకుండా చూడడానికి ఆయన పోటీకి సమ్మతించారు. గుర్తు మారినా ఆయన పార్టీ మారలేదు. కాంగ్రెస్ అభిమానులు, అనుచరులు, కార్యకర్తలు ఈ నిజం గుర్తెరిగి నిజమైన, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జె.కె. రెడ్డిని గెలిపించవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

—కాంగ్రెస్ అభిమానులు.



కాంగ్రెస్‌లో ఒక నూతన ఉషోదయానికి చిహ్నం-ఉదయించే సూర్యుని చిహ్నం

# నంగినంగిమాటలుచెప్పడు-నయవంచనచేయలేడు!



## పాపిరెడ్డికే ఓటెందుకు వేయాలి?

ఓట్లకోసం ఎందరెందరో వస్తున్నప్పుడు
పాపన్నకే ఓటెందుకు వేయాలన్నది మంచి ప్రశ్నే!

ఆయన నంగినంగిమాటలు చెప్పలేదు
వంగివంగి దండాలు పెట్టలేదు
మాటలమాయల గారడీ చేయలేదు
అరచేతిలో వైకుంఠం చూపలేదు
పొడి ఇసుకతో ఇల్లు కట్టించి ఇవ్వలేదు
నయవంచన చేయడం ఆయన చేతకాదు
నమ్మించి గొంతుకోయడం ఆయన తత్వంకాదు
ఉద్యమానికొక ఊరిలో ఇల్లు కట్టించలేదు
క్రాంతి పథకాలలో కోట్లార్జించలేదు
మంత్రులుగా మూటలు కట్టుకోలేదు

ఈ అర్హతలేవీ ఆయనకు లేవు.

ఆయనకున్న అర్హతలల్లా-

ఉన్నమాట ముఖాన చెప్పడం
నిజాన్ని నిర్భయంగా పల్కడం
నిప్పువంటి నిజాయితీతో బ్రతకడం
ప్రజల కష్టాలు అర్థంచేసుకోవడం
ప్రజలమేలు ఎల్లవేళలా కోరడం
పదిమందికి మంచి తలపెట్టడం
నలుగురికి తలలో నాల్కలా మెలగడం

పచ్చికలోదాగిన పాముల్లాంటి వాళ్లను
పక్కన తెచ్చిపెట్టుకుంటామంటే, పేచీలేదు;
ప్రజాజీవితంలో స్వచ్ఛత కావాలంటేమాత్రం
పాపన్నకు ఓటేయడం మన కర్తవ్యం!

-కోవూరు ఓటర్లు

కోవూరు నియోజకవర్గం
తెలుగుదేశం అభ్యర్థి
బెజవాడ పాపిరెడ్డి



నియోజకవర్గం ప్రతిష్ట
రాష్ట్రంలోనే పెంచే ప్రతినిధి
మన పాపిరెడ్డి!



# అభ్యర్థుల ఎంపికలోనే అభాసుపాలైనారు!

జిల్లాలో ఎన్నికల వాతావరణం ఇంకా వేడెక్కలేదు; ఇంకా అందుకోలేదు. అప గడువు ముగిసేదాకా అభ్యర్థుల వివరాలు తెలియకుండా వుండటం ఒక కారణం కావచ్చు. నెల్లూరులో నే నిలబడలేదు. జె. కె. రెడ్డి వుండటా, అవసరమయితేనే అనే దానిపైనే చర్చలు జరుగుతుండినాయి, నిన్నటివరకు; అభ్యర్థులు

వుండాలో, వుండకూడదో తెలియని తికమకలో పడిపోయారు; అయోమయంతో వడకుతున్నారు.

నెల్లూరు, అల్లూరు, సూళ్ళూరుపేటలకు సంబంధించి చివరి నిమిషం వరకు ఏమి జరుగుతుందోనన్న ఉత్కంఠ, ఆదుర్దతే! నెల్లూరు లోకల్లో జె కె రెడ్డిగారి నామినేషన్ కాంగ్రెస్ కార్యకర్తల్లోనే కాదు, సాధారణ జనంలోకూడా టెన్షన్ సృష్టిం




చూడా వాడని పోటీ పెట్టజాలేకాదు. పల్లెల్లోనూ స్తబ్దంగావుంది పరిస్థితి. జనంలో ఎన్నికల సంగతి అటుంచండి. వున్నపాటున ఎన్నికలొచ్చిపడేసరికి అభ్యర్థులకూ మంది మార్బలం, వాహన, వస్తుసామగ్రి సమకూర్చుకోవడం కష్టంగానేవుంది. నిన్నటి వరకు టిక్కెట్ వేట, లేదా వచ్చిన టిక్కెట్ నిలుపుకోవడానికే వారికి పుణ్యకాలమంతా సరిపోయింది. మరీ కాంగ్రెస్‌లో అధికారం అభ్యర్థుల ఎంపిక వరకు

చింది; ఉద్వేగపూరితమైన చర్చలు, వాదోపవాదాలు జరిగాయి. రెండు గంటలనుంచి నిష్క్రమించేది లేదనే స్థిర నిర్ణయానికి జె కె రెడ్డి వచ్చేశారు; ఆలోచనలో మార్పు రానివ్వకుండా చేయడానికి ఎప్పటికప్పుడు ఆవేశాలను ఉద్రేకాలను ఎగద్రోస్తూనే వుండినారు కార్యకర్తలు. స్వయంగా ఆయనకుండే, ఆయన అభిమానులకుండే, ఆయన కుటుంబ సభ్యులలోనే పోటీ సంకల్పం మరింత ప్రగాఢంగా

వుండింది. తమకు అవమానం జరిగిందని, దానికి ప్రతీకారం తీర్చుకోవాలని అందరూ పట్టుబట్టినట్లున్నారు.

28 తేది నుంచి 2 తేది వరకు జె కె రెడ్డి ఇల్లు ఒక తీర్థయాత్రా స్థలంగా వుండింది. వచ్చేవాళ్ళు, పోయేవాళ్ళు; వుండమనేవాళ్ళు; వద్దనేవాళ్ళు; రెచ్చగొట్టేవాళ్ళు, శాంతింపజేసేవాళ్ళు రామారావాదిగావచ్చిపోతున్నారు. అర్థరాత్రిలో స్వంత ఆలోచనకు జె కె రెడ్డికి వ్యవధి దొరకలేదనడం అవాస్తవం కాదు.

అయినా సంప్రదింపులు, రాయబారాలు జరుగుతూనే వుండినాయి కాబట్టి, చివరి

## కాంగ్రెస్ అధ్యాయం

నిముషం వరకు కె వి సుబ్బారెడ్డి డోలాయమానంలో వుండినాడు. అటు సర్వేపల్లిలోనూ సి వి శేషారెడ్డికి అదే పరిస్థితి.

30 తేది అర్ధరాత్రి శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి జె కె ను ఉపశమింపచేయడానికి ప్రయత్నించారు—ఫలించలేదు: జనం సంజీవరెడ్డిగారి దౌత్యమూ విఫలమైంది; 1 తేది సాయంత్రం మేగోర ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పెద్దల సమావేశం ఏర్పాటుచేశారు. వేమారెడ్డి రామచంద్రారెడ్డి, సంజీవరెడ్డి, మేనకూరు బాలకృష్ణారెడ్డివంటి వారంతా మాట్లాడారు. ఇద్దరి అభ్యర్థుల మధ్య రాజీకుదుర్తుందేమో చూస్తామన్నారు. అ

ర్ధరాత్రికే జాప్యంచేరికోసమువేచివున్నారు. పీపీ తెగలేదు; జె కె కి టిక్కెట్ ఇవ్వాలని అధిష్ఠాన వర్గానికి ఇచ్చిన చివరిగడువుకు సమాధానంలేదు. నాకు అధిష్ఠానవర్గం టిక్కెట్ ఇవ్వకపోయినా నాకు గెలిచే నేను ఏ క్రమం చేసుకునే పద్ధతి లేదని, పైగా తనపై వచ్చిన అపోహలు ఏర్పడలేదని కె వి సుబ్బారెడ్డి వాదన; గెల్చే అవకాశాలు జె కె కే ఎక్కువగా




వున్నాయి కాబట్టి, అవకాశం ఇచ్చి చూడమని పెద్దల సలహా. ఇద్దరిదీ మొండి పట్టుదలలే; వినేదెవరు? వినిపించుకునేదెవరు?

ఈ మొత్తం వివాదంలో అపోహలు, అపార్థాలు, ఆవేశ, కావేషాలు, మిత్రులపై అనుమానాలు, శత్రువులపై అభిమానాలు మామూలుగానే ఏర్పడిపోయాయి అయితే, ఎవరెన్ని చెప్పినా, ఎన్ని పరిణామాలు జరిగిపోయినా, పరిస్థితులెన్ని మలుపులు తిరిగినా జె కె రెడ్డి కాంగ్రెస్ వాదిగానే

వుంటాననుకుంటాను. ఈ రాజ్యాంగలో రెండ్రోజులు, దోషాలు, ద్వేషాలు శాశ్వతంకావు; ఆయన గెలిస్తే కాంగ్రెస్ పార్టీ పెద్ద పూలమాలవేసి లోపలకు పిలుస్తుంది! ఇంకొక రకంగా జరిగినా కాంగ్రెస్ పార్టీలోని స్నేహితులుమాత్రం అతన్ని కాదనలేరు. జె కె ఈ ఇప్పుడైనా రోజుగా, ఈ సత్యాన్ని సదా మనసులో పెట్టుకోవడం అవసరం.

ఇది అవకాశంగా తీసుకుని జె కె రెడ్డికి, జనార్ధనరెడ్డికి మధ్య కలతలు సృష్టించడానికి కుట్రలు జరుగుతున్నాయి. ఇందులో జనార్ధనరెడ్డి తప్పుందని అనుకోలేము కోవూరు, నెల్లూరు సీట్లలో ఒక దానికి జె కె కి టిక్కెట్ ఇప్పించడం కోసం జనార్ధనరెడ్డి గట్టి ప్రయత్నం చేసింది వాస్తవం. అయితే సిటింగ్‌లకు క్రింద, అది అలికాలేదు; సర్వే

కొరవ 10వ పేజీలో




ప్రజాసేవే మాకు గొప్పని చాటిచెప్పండి -

సుందరరామిరెడ్డినే గెలిపించండి!



వెనుకబడిన ప్రాంతమైన ఆత్మకూరుకు
సోమశిల ప్రాజెక్టు జలాలను సాధించి,
రైతాంగం కడగండ్లను ప్రభుత్వ దృష్టికి తెచ్చి,
పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తున్న—

డాక్టర్ బి. సుందరరామిరెడ్డిగారికి

పోలింగ్ తేది
22-11-89

హస్తం గుర్తుపై ఓటుముద్ర వేసి
అఖండ విజయాన్ని చేకూరుద్దాం

—ఆత్మకూరు ఇందిరా కాంగ్రెస్ కమిటీ.

## దేహశుద్ధి

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసుల అనే యువకునికి టిక్కెట్ ఇస్తే, తాను నామినేషన్ వేయను శ్రీ కాలంలో గౌరు ఇచ్చిన్న ఇమానతని మానుకోలేదు. నెల్లూరులో గోవర్ధన రెడ్డిని పోటీపెట్టలేదు.

పార్లమెంట్ సభ్యుల విషయంలో మాత్రం అయినవాలకు పొగలేదు, వాటికి రెడ్డి పెద్ది విక్రమలు, దబ్బు దండుకొని, అధిష్ఠానవర్గానికి ఒక జాబితా సమర్పించారట. అయితే హెచ్ కె ఎల్ భగత్ ఆ జాబితాన్ని చింపిపారేసి, తను కంప్యూటర్ల చెప్పే అభ్యర్థులకు, టిక్కెట్ పొందవలసి వచ్చిందని అన్నారట. సందు ఇచ్చి వుంటే, పార్లమెంట్ టిక్కెట్లను పాటు చేసి వుండేవారు నెన్నా రెడ్డి.

మొత్తంమీద కాంగ్రెస్ వున్న క్లిష్టపరిస్థితులలో నెన్నా రెడ్డి వంటివారి కారకులు, ఆ పార్టీ దురదృష్టమనే భావించాలి అన్న వనవస్సుల దాలవిన్నట్లు కర్నూలు నుంచి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ఒక ప్రకటన చేస్తూ, వారే ముఖ్యమంత్రి నెన్నా రెడ్డి అని అన్నారు. ఇది పార్టీలో తీవ్రమైన అలజడి లేపింది. రాష్ట్ర నాయకులంతా మండిపడుతున్నారు. తిరుగుబాటు ఆలోచనలో వున్నారు.

కాంగ్రెస్‌లో ఎన్ని తప్పులు జరుగుతున్నప్పటికీ, ప్రజలలో ఆ పార్టీపట్ల ఇదివరకటంత వ్యతిరేకత కన్పడక పోవడమే రాజకీయ పరిశీలకులను ఆశ్చర్య పరుస్తున్నది. ఒక అంచనా ప్రకారం ఈసారి కనీసం 16 పార్లమెంట్ సీట్లలోనైనా కాంగ్రెస్ గెలువవచ్చునంటున్నారు అసెంబ్లీపైన మాత్రం ఎవరికీ అంచనాలేవు. ★

### జనవాణి

(6వ పేజీ తరువాయి)

వద్దుమొర్రో అని అయోధ్య ప్రజలు మతాధిపతులు, అర్చకులుమొత్తుకుంటున్నా కరాహూలలరతంగం దేశమంతటా జరుగుతున్నది ఇందులో బిజెపికి రాజకీయ ప్రాధాన్యంలేదని చెప్పగలరా?

ఎవరి కొంపలు కూల్చుకొంటున్నారనుకుంటున్నారని ఈ పాండవులకు ఇది రాముడిపై ప్రేమేనా? మరి అంతగా అనుకుంటుంటే ఒక్క పూరి ఎట్లా పెట్టి వుండలేదు. ఈ ఏకాదశి కాలంలో రాష్ట్ర రాజకీయమా, ఎన్ని ముఖాలు ఎత్తి 'రామో విగ్రహవాన్ ధర్మః' అన్నాడు వాల్మీకి మహర్షి. ఆ ధర్మస్వరూపుని పేరిట ఇంత రక్తపాతం జరపడం, మతమార్పిడుల పై దృష్టి పెట్టకపోవడం, కత్తులు నూరుకోవడం, గొంతులు కోసుకోవడం, ధర్మమా? మనిషివల్ల మనిషి చూపిస్తున్న రాక్షసమైన అమానుషత్వానికి, దయారాహిత్యానికి ఆ రాముడే కారకుడా? పిచ్చి పాకుగా కట్టకలిస్తే రాముడు, రాముడికి ప్రియమైన పనులు సంతోషించే రీతిగా కట్టవచ్చుకదా దేవాలయాన్ని?

నెల్లూరు —శారదాకుమార్

### నెల్లూరు ముచ్చట్లు

(8వ పేజీ తరువాయి)

ఈలోగా చుట్టుప్రక్కలవారు గుమిగూడి అరవబోయారట; కానీ, బయట వున్న బందిపోట్లు వారిపై రాళ్ళు విసిరి, అరిస్తే లోపలున్నవారందరినీ చంపేస్తామని బెదరించారట. పోలీసుకు ఫోన్ చేశారటగాని, వారు వచ్చేలోగా వీరు వెళ్ళిపోయారు. మొత్తం దోపిడి 25 నిముషాలలో పూర్తిచేసుకున్నారట బందిపోట్లు దరూ అరవయాసలో తెలుగులో మాట్లాడారట

వేదాయపాలెం ప్రాంతంలో శరవేగంగా ఇళ్ళ నిర్మాణం జరుగుతున్నది. ఇప్పు చెదురుమదురుగా వుండడంతో బందిపోట్లకు అనువుగావుంది వాతావరణం. పోలీసులు ఈ ప్రాంతంలో రాత్రిపూట ప్రత్యేక నిఘా పెట్టకుంటే లాభంలేదు.

### జె. కె. రెడ్డిపై ప్రేమతో ఆత్మహత్యాయత్నం

జె కె రెడ్డికి కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వకుండా అవమానపరచినందుకు నిరసనగా 2 తేది మధ్యాహ్నం ఇద్దరు యువకులు ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ మొహిద్దీన్, కృష్ణ ప్రకాశ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ రఫీ అనే యువకులిద్దరు రోడ్డుపై నిద్రమాత్రలు మ్రింగి పడిపోయారట, వారిని వెంటనే పెద్దాసుపత్రికి తరలించి, ప్రతిశీలించారు.

రాజకీయవాదులపై ఇంత పిచ్చి అభిమానం పెట్టుకుంటే లాభంలేదు.

మానవ మనకు చాలా ఆదుర్దపడవలసిన విషయం, అభిమానులలోనిన్ని ఇంతెక్కువగా జరుగుతున్నది అదనవు. జె కె రెడ్డికి వినయమైన సంపద, ఈ అభిమానులే! ★

### దేశం చిత్రం

(7వ పేజీ తరువాయి)

తంలో పద్ధతులు దొరకవుగదా! పైగా అర్థ, అంగబలంలో, ఆ దుర్గాలు వరి దయాంలో శ్రీనివాసులురెడ్డికంటే వాపిరెడ్డి ఒకమెట్టు పైన వుంటారు.

మొత్తంమీద తెలుగుదేశం అభ్యర్థుల ఎంపిక పార్టీని బహిరంగంలో పెద్దగా సమస్యలు సృష్టించలేదు. బహిరంగంగా ఇది ఆ పార్టీ అదృష్టమనుకోవాలి! ★


Welcut Tools

Shed No. 2-A, Industrial Estate
Gudur-524 102 (A.P.) Phone : 371

గూడూరులో నూతనముగా నెలకొల్పబడిన ఆధునాతన 'మెషిన్ షాప్' (Machine Shop) లో పనిచేయుటకు ఈ దిగువ తెలిపిన పోస్టులకు అర్హతగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

| పోస్టులు | అర్హత |
| --- | --- |
| 1) టర్నర్ (Turners) | తగిన ట్రేడ్‌లో ఐటిఐ |
| 2) మెషినిస్టులు (Machinists) | అర్హత కలిగి, కనీసము |
| 3) మిల్లర్స్ (Milling M/c Operator) | 2 సం॥ మెషిన్‌షాప్ అనుభవము కలిగి ఉండవలెను. |

అర్హులైన అభ్యర్థులు ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపు, పూర్తి వివరములతో దరఖాస్తుచేయవలెను.




### ఉత్తరక్రియలు

మా తల్లి
కందికట్టు బాలసరస్వతమ్మ
27-10-89 తేది శుక్రవారం
స్వర్గస్థురాలైనది.
ఆమె ఉత్తరక్రియలు 8-11-89 బుధవారం నెల్లూరు కరణాలవీధిలో మా స్వగృహమున జరుగును. కాన తెలియజేయడమైనది.

—కందికట్టు చంద్రశేఖరం, నాగరాజు, వెంకటరమణ






## ఉదయగిరి నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి


రైతులు, అట్టడుగువర్గాలవారి అభ్యుదయంకొరకు పాటుపడుతున్న, దేశ ఐక్యతే పరమావధిగా భావించిన, అధికారాన్ని మారుమూల పల్లెలకు అందించే యత్నంచేయుచున్న ఇందిరా కాంగ్రెస్—

ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి. యువకుడు, ఉత్సాహవంతుడు

## మాదాల జానకిరాంగారికి

ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా, ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం శ్రమిస్తున్న యువకుడు, విద్యాధికుడు

## ఎం. రాజమోహన్ రెడ్డి B.E. గారికి





హస్తం గుర్తుపై మీ ఓటు ముద్రవేసి అఖండవిజయం చేకూర్చవలసిందిగా ప్రార్థన

—ఉదయగిరి కాంగ్రెస్ పక్షాల్లు

# అసంతృప్తి, అలుకలు దిగమ్రింగుకుంటున్నారు!

కాంగ్రెస్‌తో పోలిస్తే తెలుగుదేశం పరిస్థితి మెరుగనేగాని, వారి అసంతృప్తం కూడ, అలుకల రీవాకు తక్కువేం లేదు. అనేకులు ఆక్రోశంతో ఉడికిపోతున్నారు. రామనారాయణరెడ్డికి రావూరు సీటు పెద్ద శిక్ష. దాన్ని మార్పించుకోవడానికి చేసిన ప్రయత్నాలు వ్యర్థమైనాయి. పైగా అడిగిన దానికి మాటిపోని మాటలతో ... శ్రీనివాసులురెడ్డిని తీసేసిన తర్వాత మం త్రివదవిన్నా, జిల్లాలో నీకు పెద్దరికం రెడ్డి చేస్తున్నట్లున్నారు పోరదుడిటలు, ఆగ్రహం అధిష్ఠానవర్గంపైకంటే తనపైనే అధికంగానున్నట్లు. మంత్రిగారికి తెలి రావడంలేదు. అసలే గెలుపు అనుమానాస్పదమైన రావూరులో కుటుంబ రీవాకులు, వర్గంలోని విభజ్యాహం, సర్లిప్తత వంస్థి తిని విషమింపజేస్తున్నాయి.

ఆనం కుటుంబంలో జిల్లా కు సంబంధించినంతవరకు యాక్టివ్ మెంబర్ వివేకానందరెడ్డి! రామనారాయణరెడ్డి వదవులో వెళ్ళారు; అక్కడ ఏమిజరిగిందో తెలియదు కాని ఒక్కడే తిరిగివచ్చారు.

నిజానికి కాంగ్రెస్ కంటే జిల్లా తెలుగుదేశంలో టిక్కెట్లుకోసం కంగవడినవారి సంఖ్య అధికం. సా ఖా త్తు జిల్లా అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డికి కూడా టెండిచెయ్యి చూపి చంది అధిష్ఠానవర్గం. జిల్లాలో ఎన్ టి ఆర్ 'ఆత్మీయవర్గం' గా పేరుపొందిన ధనేకుల, గంగిరెడ్డి రమణయ్య నాయుడు, వేమూరి జాబూరావుల త్రయానికి సైతం సున్నా చుట్టాడు. ఉదయగిరి సుంకర హనుమంతరావుకు టిక్కెట్ చేతిలోపెట్టి, తిరిగి పెరుక్కున్నారు. బెజవాడ పాపిరెడ్డి కుటుంబీకులు కాంగ్రెస్ నాయకులు చేయలేకపోయిన పని ఇది. మొగమాటాలు, మెహర్బానీలు, సగం మంది కొత్తవారనే ఆదర్శాలు అన్నీ తల పెట్టి,పార్టీ విజయాన్నే పరమావధిగా భావించడమేకాదు. అవసరమైన చోట అభిమానాన్ని కూడా చంపుకున్నాడు. వెంకటగిరిలో నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికి టిక్కెట్ ఇవ్వడమంటే, ఎన్టీ ఆర్ తనకు తానే ఎంతో రాజీపడివుండాలి.

అయనపరే. జనార్దనరెడ్డిని ఎదిరించే మొనగాడు మరెవ్వరూ దొరకక దిగ్గరటికా దనుకుందాం; సర్తి పక్షాశం సంగతేమిటి నాదెండ్ల భాస్కరరావు శిబిరంలో రక్షణ పొందినవాడతడు. ఆయనా టిక్కెట్ ఇవ్వడమంటే. వేనాటి సోదరుల అండలేనిదే సూళ్లూరుపేటలో పార్టీకి మనుగడలేదని భావించివుండాలి. ఎన్టీ ఆర్ వంటి అహంభావి ఇంతగా రాజీపడ్డారంటేనే, తనపార్టీ గెలుపుపట్ల ఆయన ఎంత పట్టుదలతో వున్నాడో అర్థంచేసుకోవచ్చు.

ఉదయగిరిలోనూ అదే జరిగింది. మునుపు గా టిక్కెట్ శ్రీ సుంకర హనుమంతరావుకే ఇచ్చారు. పెను ఉద్దేశ తరగలు కెంపెనడాను, స్థిరపడను, యువకుడు ఆయన, ఆయనే కంకం విజయరామిరెడ్డి నేడుగా ఎన్టీఆర్‌నే బెదిరించి వచ్చారట. ఉదయగిరిలో నెల్లూరు నా టా కు రామ రెడ్డి తెల్లపు రాయలసీమ తరహాలో రౌద్రరూపం ధరించాలి; నన్నుకాదంటే పార్టీకి పుట్టగతులు లేకుండాచేస్తాను'' అని వలా... వచ్చారట.





## తెలుగుదేశం అధ్యాయం

అల్లూరులో ఆశాభంగం ఎదురైంది. కాటి కొండపనాయుడు బ్యాం దా ని కి చేసిన అన్యాయం అంతా వదికాడు; ఒక్క సర్వేపల్లిలోనే 16 మందిని నిరాకరించారు.





పట్టిపెట్టాం; నీ సంతృప్తికోసం లక్ష్మయ్య నాయుడ్ని, అంకయ్యగౌడ్‌ను విస్మరించుకున్నాం; పార్టీని జిల్లాలో పటిష్ఠం చేయాల్సింది పోయి, నీ నియోజకవర్గంలో నీకు సీటువద్దని ఆగంచేస్తున్నావు-ఇది నీకే వదువులుక్కున్నగాలేదా; పోటీకే భయపడిపోయేనీకు మంత్రిత్వం దండగకాదా'' అన్నారట, అధినేతలు.

వివేకానందరెడ్డికి టిక్కెట్ రాకపోవడంతో, వారి వర్గమంతా దిగాలుపడిపోయింది. అసిందనూ రామనారాయణ పైకెగబాకినా, అనువరులలో అభిమానం సంపాదించుకోలేకపోయారు. ఆనం భక్తవత్సలు రెడ్డిగారు టిక్కెట్ ఇస్తే పోటీకి రెడీయేకాని, ఇంకొకరికోసం ఒక్కలిపించుకునే భౌరవతీసుకోరు. ఈ పరిస్థితిలో వివేకానందరెడ్డి అలకపక్షాసం రావూరు, నెల్లూరులపై పడే ప్రమాదముందని దేశం నాయకులు భయపడ్తున్నారు. హైదరాబాదులోనే కోపగృహంలో సెటిలైపోయిన అన్నను బుజ్జగించడానికి రామనారాయణరెడ్డి నామినేషన్ వేయగానే హైదరా-

ఇంతమంది భంగపడినా, తిరుగుబాట్లు, వెన్నుపోట్ల సమస్య కాంగ్రెస్‌కున్నంతగా, తెలుగుదేశంలోలేదు. ఎవరికివాడు అసంతృప్తి, అలుకలు దిగమ్రింగుకున్నారనే అనుకోవాలి. దెబ్బమీద అలిగితే నష్టం ఎవరికనే సత్యం తెలిసినవారుకదా!

మొత్తంమీద ఎన్ టి రామారావు జిల్లాలో ఒకటి రెండు నియోజకవర్గాలలో తప్ప, గెలుపును ప్రధానంగా తీసుకుని టిక్కెట్ల పంపకం చేసినట్లున్నారు.

హనుమంతరావుకు సిఫార్సు చేసింది ఎన్టీఆర్ పుత్రుడు; అయినా కొడుకు మాట కాదని విజయరామిరెడ్డిని వెనక్కి పిల్చి, టిక్కెట్ ఇచ్చి పంపారు.

కోవూరులో శ్రీ బెజవాడ పాపిరెడ్డిని పోటీకి దింపడంలోనే ఎన్టీఆర్ రాజనీతిజ్ఞత అర్థమైపోతుంది. శ్రీనివాసులురెడ్డి వాళ్ళ టికి, నిరాదరోపడా వారాంత్యానికి పాపిరెడ్డి అభ్యర్థి అయితే బ్రేక్ పడిపోతుంది. తప్పులెన్నడానికి పాపిరెడ్డి రాజకీయ జీవ

—కొంత రవి పిటిలో




అధికార దాహంతప్ప
అభివృద్ధిపట్ల ఆసక్తిలేని
అవినీతి రాజకీయాలకు
అంతం పల్కుదాం రండి!



రమేష్‌రెడ్డికి
మీరిచ్చే ప్రతి ఓటు
నెల్లూరు నియోజకవర్గ
అభివృద్ధికి
మనందరి కృషిలో
తొలిమెట్టు

నిస్వార్థ, నిరుపమాన ప్రజాసేవాభిలాషి
నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి
మన ఎన్. టి. రామారావు అభిమాన అభ్యర్థి

## తాళ్ళపాక రమేష్‌రెడ్డిగారికి

సైకిలు గుర్తుపై మీ ఓటువేసి అత్యధిక
మెజారిటీతో గెలిపించ ప్రార్థన.



-నెల్లూరు పట్టణ ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం

## మామూలు గరంమసాలా చిత్రం

# లంకేశ్వరుడు

**చిత్ర సమీక్ష**
**గ్రిద్దలూరు గోపాలరావు**

అనకాపల్లి స్వప్నను తీసుకుని ఎస్.పి.గా పనిచేస్తున్న కళ్యాణ్ ఇంట్లోనుంచి వెళ్ళిపోతారు.

"ఎక్కడికి వెళ్తున్నావు?" అడుగుతాడు శివ.

"ఈ ఇంట్లో ఉండటం సాధ్యం లేదు" అంటాడు కళ్యాణ్.

[illegible]

వేళాన్ని గుర్తుపెట్టుకునేంతవరకు చెప్పకోవద్దు. శివను బంధించేందుకు స్వప్నను దగ్గిపోయినట్లు ... [illegible]

... కనిపిస్తుంది. అంతని వలం ధ్వని మధురంగా వినిపిస్తుంది. చిరంజీవి, కళ్యాణ్ చక్రవర్తి, రేవతి నటనా ప్రతిభ గొప్పగా కనిపిస్తుంది. అన్నాచెల్లెళ్ల అనురాగబంధం బలంగా దర్శనమిస్తుంది. ... [illegible]

... చిత్రమంతా మామూలు గరంమసాలాలతో నిండిపోయింది. ఈ రెండు సన్నివేశాల్లో దాసరి నారాయణరావు దర్శక ప్రతిభ ... [illegible]

... సైట్లలో చిరంజీవి చురకైన నైపుణ్యాన్ని గుర్తు తరపరచినా ప్రాయారా *

సుబ్రహ్మణ్యం శ్రీనివాస్, శ్రీలక్ష్మి లక్ష్మీప్రియ పాత్రధారులు

### నమోదు చేయబడిన కొత్త చిత్రాల పేర్లు

జాగృతి ఆర్ట్ పిక్చర్స్ 'జనని', పెర్ఫెక్ట్ ప్రొడక్షన్స్ 'అశోకన', సూర్యా మూవీస్ 'కాపికాదరం', పద్మాలయ ఫిలిమ్స్ 'గూండా పాలిక', శ్రీ అన్నపూర్ణ సినీ చిత్ర 'ఇన్స్పెక్టర్ రుద్రమదేవి', ... సూర్యా మూవీస్ 'కర్తవ్యం', ప్రసాద్ సినీ ఎంటర్ ప్రైజెస్ 'లేడీ ల్లీడర్', శ్రీ కరిదేళ్ల నందిని క్రియేషన్స్ 'కర్పూరం', శ్రీ అన్నపూర్ణ సినీ చిత్ర 'రక్త పోరాటం', విజయలక్ష్మి మూవీస్ 'రౌడీ మొగుడు', పి.వి.ఎస్. క్రియేషన్స్ 'సత్యాగ్రహ'.

### చిత్రహింసల వ్యథ

(9 వ పేజీ కొరవ)

మవ్వ పెట్టుకున్నతో పిహా నెత్తుటిమడుగులా ... అని ఒకమెఱ చెపుతా. సిటీలో దొంగలను పరమాకస్తావని ... "ఎస్. పి" ప్రగల్భాలు పల్కుతుంటే ... [illegible]

[illegible]

—దేవేంద్ర

## సినిమా

(9 పేజీ కొరవ)

పూడి మారుతీరావు, జె.వి. రమణమూర్తి, వై. విజయ, అన్నపూర్ణ, శ్రీలక్ష్మి, ... తదితరులతోపాటు సింహపురి సుధాకర్ నటిస్తున్నారు. మాటలు : సత్యానంద్.

### బాపు దర్శకత్వంలో "కుచేలోపాఖ్యానం"

నేడు ఎక్కడ చూసినా 'వేగం' కొట్టొచ్చినట్లు కనబడుతోంది. మనిషి నిజ జీవితానికి అలవడిపోయాడు. బస్సుల్లోనో, ఆటోలోనో వ్యయప్రయాసలకోర్చి థియేటర్‌కు వెళ్ళి ... [illegible]

సంగీతం: కె.వి. మహాదేవన్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కె. విశ్వనాథ్.

### చిత్రప్రచారానికి సెన్సార్ బోర్డు

సెన్సార్‌వారు ఎలాంటి దృశ్యాలను తొలగిస్తారో చాలామంది నిర్మాతలకు బాగా తెలుసు. ఐతే, తెలిసీ వాటికి ... తప్పించుకుంటాయనే ఆశతో కొన్ని ... అభ్యంతరమైన దృశ్యాలను చిత్రీకరిస్తూనే వుంటారు. ... చిత్రం విడుదలలో ... [illegible]

### "ప్రేమకోసమై వలలో పడెనే..."

[illegible]

సర్వశ్రేష్ఠమైన మందులకు
Sudhakar Medicals
సుధాకర్ మెడికల్స్

### ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా,

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట మండలంలో వేన కసవారెడ్డిపాళెం గ్రామములో ... బంది సుబ్రహ్మణ్యం భూమి ... గుడి సుబ్రహ్మణ్యం భూమి, పడమర ... పోలయ్య భూమి, ఉత్తరం నల్లిబోయిన శ్రీనివాసులు భూమి హద్దుల లోగల నం. 8 పట్టా దాఖలా సర్వే నం 89/4 పూరా విస్తీర్ణం 0.28 ట్ల నల భూమి లేటు మామగారైన నల్లిబోయిన అబ్బులుపేర పట్టా కలిగి వారి తదనంతరము లేటు నా భర్త నల్లిబోయిన మునుస్వామి హక్కు అనుభవములోనికి రాబడి తదనంతరము నా హక్కు ... ఈ భూమి ఇతరులెవ్వరికి యేలాంటి సంబంధము లేదు. కావున ఈ భూమిని ఇతరులు వేరెవ్వరి పేరనైనా అడమానములు గాని విక్రయములుగాని చేయుదు కొన్న అట్టివి చెల్లనేరవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

నల్లిబోయిన పట్టమ్మ
W/O. మునుస్వామి కసవారెడ్డిపాళెం

### నెల్లూరు సబార్డినేట్ జడ్జి కోర్టులో

O S No 274/88

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వేరాయపాళెం — వాది

Vs

పి. బాబురెడ్డి మరిద్దరు — ప్రతివాదులు

డి1 పామూరు బాబురెడ్డి S/O. అంకిరెడ్డి
డి3 పామూరు సత్యవతమ్మ
W/O. బాబురెడ్డి
పై ఇద్దరికి సాకిన్స్
ప్లాట్ నెం. 9/15 పోలీసు కాలనీ
నెల్లూరు టౌన్

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా పై నంబరు దావాకి రావలసిన బాకీ మొత్తము రూ. 23,981/-లు రాబట్టుకొనే నిమిత్తమై మీ మీద దావా వేసియున్నారు. సదరు దావా నోటీసు నిమిత్తమై 29.11.89 తేదికి వాయిదా వేయబడి వున్నది. సదరు 29.11.89 తేదిన మీరు పై కోర్టుకో ఉదయం 10 గంటలకు హాజరై ఆక్షేపణలు వున్నయెడల స్వయముగాగాని, వకీలుద్వారా గాని తెలుపుకొనవచ్చును. లేనియెడల సదరు కేసు మీ పరోక్షమున తీర్మానించబడును. వాయిదా 29.11.89 తేది

.యం. గోపాలరావు
వాది అడ్వొకేటు

MASON'S CHOICE · CUSTOMER'S PREFERENCE
A BIRLA PRODUCT
Texmaco Cement
ACCREDITED DISTRIBUTOR
DEVARAYA AGENCIES
Pogathota, Nellore - 524 001. Phone 4341

# బంగారు భవిష్యత్తా? బూడిద రాసులా?
# ఏది కావాలో తేల్చుకునే సమయమిదే!



వెంకటగిరి నియోజకవర్గం
కాంగ్రెస్ అభ్యర్థి
## శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి

తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి
**డా॥ చింతా మోహన్**
లకు అఖండవిజయం చేకూర్చవలసిందిగా
ప్రార్థిస్తున్నాము.



## పొరపాటు చేస్తే సరిదిద్దుకోలేము!

అల్లుళ్ళ పెత్తనం, అధికార దాహం, అవినీతిమయంగా
వున్న తెలుగుదేశం ప్రభుత్వం నుంచి విముక్తమయ్యే
అవకాశం రాష్ట్ర ప్రజలకు లభించింది.
ఇదొక సువర్ణావకాశం; చేజార్చుకుంటే తిరిగి
ఐదేళ్ళపాటు నరకతుల్య పరిపాలనా శాపగ్రస్తులమౌతాము
ఇప్పటికే ఏడేళ్ళపాటు రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయింది;
అవినీతి పెరిగిపోయింది; పోలీసురాజ్యం పెచ్చరిల్లుతున్నది.
జీతాలుకూడా ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడుతున్నది.

## మరొకసారి పొరపాటు చేస్తే మనకు మిగిలేది బూడిద రాసులే!

ఆలోచించుకోండి: మీరువేసే ప్రతిఓటు అత్యంత
విలువైనది; ఐదేళ్ళ భవితవ్యానికి నుదిటిగీత వంటిది.
ప్రజల మేలుకోరే, ప్రజల బాగుకు శ్రమించే,
ప్రజల కష్టాలుతీర్చే, ప్రజల వెతలుబాపే

## కాంగ్రెస్‌కే ఓటు ఇవ్వడం మన ధర్మం-
## రాష్ట్రం శ్రేయస్సుకు అదే శరణ్యం!



## జనార్ధనరెడ్డికి ఓటిచ్చి గెల్పించండి-
## వెంకటగిరి భవిష్యత్‌కు బంగారుబాట పరవండి!

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001